విలేకరులు కావలెను
ఆంధ్ర తెలంగాణ రెండు తెలుగు రాష్ట్రాలలో
జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్స్, మండల
రిపోర్టర్, కంట్రిబ్యూటర్స్, యాడ్ ఎగ్జిక్యూటివ్స్, కావలెను
తెలుగు భాష పై అవగాహన, వార్తలు రాయగల సత్తా
ఉన్న వారికి ప్రాధాన్యత ఇవ్వబడును
MOBILE : 8886090199, 9885211993,

అనంత ప్రభ
తెలుగు దిన పత్రిక

అనంతపురం
శ్రీ సత్యసాయి
5
శుక్రవారం 20 ఫిబ్రవరి 2026



# బాల్య వివాహాల నిర్మూలన పై గ్రామ సభ తీర్మానం





- బాల్య వివాహాల నియంత్రణపై జాతీయ ప్రచార కార్యక్రమం
- చిన్న వయసులో చదువుపై దృష్టి సాధించాలి

కూడేరు ఫిబ్రవరి 19 (అనంత ప్రభ)

కూడేరు మండల పరిధిలోని గొటుకూరు గ్రామంలో గురువారం రోజున బాల్య వివాహాల నియంత్రణపై ఉరవకొండ ఐసిడిఎస్ ప్రాజెక్టు సిడిపిఓ డాక్టర్ బి.ఎన్ శ్రీదేవి మరియు ఐసిడిఎస్ మండల సూపర్వైజర్ సురేఖమ్మ వారి సిబ్బందితో బాల్య వివాహాల నిర్మూలనపై 100 రోజులు జాతీయ ప్రచార కార్యక్రమంపై గ్రామసభ తీర్మానం చేశారు. ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ పంచాయతీ సెక్రెటరీ, మహిళా సంరక్షకురాలు పాఠశాల హెడ్మాస్టర్, విలేజ్ రెవెన్యూ అధికారి, ఏఎన్ఎం అంగన్వాడి వర్కర్స్, ఎన్ జి ఓ ఎలక్టడ్ పంచాయత్ విమెన్ మెంబెర్ స్థానిక ప్రజలు స్వచ్ఛందంగా పాల్గొన్నారు. ఉరవకొండ ఐసిడిఎస్ ప్రాజెక్టు డైరెక్టర్ సిడిపిఓ డాక్టర్ బి.ఎన్ శ్రీదేవి ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ భారత ప్రభుత్వం మరియు రాష్ట్ర ప్రభుత్వం దిశా నిర్దేశం ప్రకారం బాల్య వివాహాల నివారణకు ప్రత్యేక చట్టాలు అమలు చేశారని బాల్యా వివాహాలు పట్ల బాలికల ఆరోగ్యం, విద్య, భవిష్యత్తు మరియు సమాజాభివృద్ధికి తీవ్రంగా హానికరమని గ్రామసభ గుర్తించినదని అందువల్ల బాల్య వివాహాలను అరికట్టడం పై గ్రామసభ ను ఏర్పాటు చేయడం జరిగిందని గ్రామపంచాయతీ పరిధిలోనే 18 సంవత్సరాల లోపు బాల,బాలికలకు బాల్యవివాహాలు జరగకుండా పూర్తిగా నివారించుటకు గ్రామ సభ తీర్మానంలో బాధ్యత తీసుకుంటుందని ఈ గ్రామంలో బాల్య వివాహాలు జరిగినట్లయితే వెంటనే చట్టబద్ధ చర్యలు తీసుకునేలా సంబంధిత అధికారులకు సమాచారం అందించాలని బాల్య వివాహాల నివారణలో గ్రామ సర్పంచ్, వార్డు సభ్యులు, అంగన్వాడి కార్యకర్తలు , ఉపాధ్యాయులు, స్వయం సహాయక సంఘాలు, మరియు యువజన సంఘాలు కమిటీ మెంబర్స్ గ్రామస్తులు అందరు స్వచ్ఛందంగా కలిసి బాల్యవివాహాలు అరికట్టడంపై రచ్చకట్ట మీద ప్రజల సమక్షంలో ప్రతిజ్ఞను నిర్వహించారు. చిన్న వయసు పెళ్లి జరిగినట్టయితే రెండు సంవత్సరాలు జైలు శిక్ష లక్ష రూపాయల జరిమానా విధించడం జరుగుతుందని కాబట్టి గ్రామంలో ఎక్కడైనా చిన్న వయసులో పెళ్లిళ్లు జరిగితే కచ్చితంగా 1098 కి కాల్ సెంటర్ కు లేదా సంబంధిత అధికారులకు సందేశాన్ని ఇవ్వాలని చిన్న వయసులో వివాహాలు పెరగడం వల్ల కలిగే అనర్థాల గురించి అలాగే పిల్లల హక్కులు వారి పౌష్టికాహారం పరిశుభ్రత అలాగే ఫీల్ డెవలప్మెంట్ ఆరోగ్యం, పోషణ, విద్య యువతి అభివృద్ధి గురించి వివిధ అంశాల పట్ల అవగాహన విద్యార్థులకు తెలియజేశారు.సమాజంలో బాల్య వివాహాల నియంత్రణ కు అడ్డుకట్టు వేయకపోతే చిన్న పిల్లల యొక్క జీవితం అంధకారంలో పడే ప్రమాదం పొంచి ఉందని సమాజంలో ప్రతి ఒక్కరు తమ వంతు బాధ్యతగా బాల్య వివాహాలకు అడ్డుకట్టు వేయడానికి ప్రయత్నించాలని ఆమె అన్నారు. కొందరు తల్లిదండ్రులు ఆడపిల్లకు పెళ్లి చేస్తే బాధ తీరిపోతుందనే లాగా చిన్న వయసులోనే బాల్య వివాహాలు చేయడానికి తల్లిదండ్రులు ప్రేరేపించరాదని అలా ప్రేరేపించిన ఎడల ప్రభుత్వ దిశా నిర్దేశం ప్రకారం ఎంతటి వారైనా శిక్ష అర్హులవుతరని బాల్య వివాహాలు చేసుకోవడం వల్ల కలిగే అనర్థాలు గురించి పూర్తిస్థాయిలో అవగాహన కల్పించారు.చైల్డ్ మ్యారేజ్ లను ఎవరు కూడా ప్రోత్సహించరాదని బాల్య వివాహాలను అరికట్టడానికి అంతా సమిష్టిగా కృషి చేయాలని అప్పుడే చిన్నపిల్లల యొక్క భవిష్యత్తుకు బంగారు బాటలు వేయగలమని మరి ముఖ్యంగా నేటి సమాజంలో కొందరు సామాజిక మాధ్యమాల మోజులో మరియు వాట్సప్ ద్వారా పరిచయాలతో మొదలై..... ఆ....పరిచయం కాస్త ఆకర్షణగా మరి ఎదుటివారి వ్యక్తిత్వాన్ని, తారాస్థాయికి ప్రేరేపిస్తూ విడిపోని బంధంగా మార్చి... ఎదుట వ్యక్తుల మంచితనం సానిహిత్యాన్ని ఆసరాగా చేసుకుని చాకచక్యమైన మాయమాటలుతో దగ్గరై ఎదుటి వ్యక్తి బలహీనతను లక్ష్యం చేసుకుని మోసగిస్తూ శారీరిక సంబంధాలతో బలపడి విడిపోని బంధంగా మార్చడం, ఇవన్నీ పూర్తిగా తెలిసోచ్చే లోపే బరువు బాధ్యతలు పెరిగి జరిగే అన్యాయాలు జరిగిపోవడంతో ఏమి చేయలేని నిస్సహాయ స్థితిలో జీవితం అంధకారంగా మారిపోతుందని టీనేజ్ ప్రెగ్నెన్సీ అనేది భవిష్యత్తు నిరుత్సాహాన్ని కలిగించడమే కాకుండా జీవితం అంధకారంగా మార్చేస్తుందని ఆడపిల్లల ప్రతి ఒక్కరు మోసపూరిత వ్యక్తుల పట్ల , ఆకుతాయి వ్యక్తుల పట్ల అప్రమత్తంగా జాగ్రత్తగా ఉండాలని సమాజంలో జరుగుతున్న పరిణామాలపై అవగాహన పెంచుకోవాలని పిల్లలు తెలిసి తెలియని వయసు లో తొందరపడి పెళ్లిళ్ల చేసుకోరాదని విద్యను అభ్యసించే వయసులో కెరియర్ పై దృష్టి సాధించాలని ఆడపిల్లలకు 19 సంవత్సరాల పైబడి మగ పిల్లలు అయితే 24 సంవత్సరాల తర్వాత పెళ్లి చేసుకోవడం సురక్షితమని వారన్నారు. ఈ కార్యక్రమంలో ఉరవకొండ ప్రాజెక్టు డైరెక్టర్ సిడిపిఓ డాక్టర్ బి.ఎన్ శ్రీదేవి, ఐసిడిఎస్ మండల సూపర్వైజర్ సురేఖ, వీఆర్వో, మహిళా సంరక్షకురాలు, అంగన్వాడీ కార్యకర్తలు, స్థానిక ప్రజలు చిన్నపిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు

# జంటహత్య కేసులో ఐదుగురు అరెస్ట్
## సీఐ కౌలుట్లయ్య



శింగనమల, ఫిబ్రవరి 19 (అనంత ప్రభ )

శింగనమల మండలము,పరిధిలోని తరిమెల గ్రామములో దండోరా నల్లప్ప అతనికి ఇద్దరు భార్యలు, ఇతని చనిపోయిన తర్వాత ఇతనికి చెందిన భూమి మరియు ఇల్లు విషయం తన చిన్న భార్య అయిన దండోరా ఎల్లమ్మ మరియు ఇతని చిన్న కుమారుడు దండోరా అంబేద్కర్ అలియాస్ చిన్న లు నల్లప్ప కు చెందిన పెద్ద భార్య లక్ష్మి దివి ఆమె కుమారులకు తెలియకుండ ఎల్లమ్మ ఆమె పేరు మీద భూమి, ఇల్లు మార్చుకున్నారు అని ఆ విషయంలో లక్ష్మి దేవి, దండోరా మాదిగ జగ్జీవన్ రామ్ అలియాస్ మోహన్, దండోరా ఓంకార్ అలియాస్ పెట్టి మరియు అతని స్నేహితులు అయిన శ్రీనివాసులు, సాయి కిరణ్ లు కలిసి కొడవలతో ఎల్లమ్మ ఆమె కుమారుడు దండోరా అంబేద్కర్ ను ఇస్తానుసరము నరికి చంపిన కేసులో ముద్దాయిల అరెస్టు విషయం గురించి.నిందితుల వివరాలు1. మాదిగ దండోరా జగ్జీవన్ రామ్ అలియాస్ మోహన్, వయస్సు 26సంIIలు, తండ్రి లేట్ యం.నల్లప్ప, తరిమెలగ్రామం.శింగనమల.మండలంమండలం 2. మాదిగ దండోరా ఓంకార్ అలియాస్ పెట్టి, వయస్సు 21 సం,,లు, తండ్రి లేట్ యం. నల్లప్ప, తరిమెల గ్రామం3. మాదిగ దండోరా లక్ష్మి దేవి వయస్సు 50 సం,,లు, భర్త లేట్ యం.నల్లప్ప, తరిమెల గ్రామం శింగనమల మండలం..ఇల్లూరు గ్రామం గార్లదిన్నె మండలం. 4. శ్రీనివాసులు ఏ శ్రీనివాసులు వయసు 27 సం,,లు, తండ్రి లేట్ రంగప్ప, డోర్ నెంబర్ 2-178,5. బోయ మండ్ల సాయి కిరణ్ వయస్సు 21 సంలు, తండ్రి: చంద్ర, వరిపల్లి గ్రామం, పెద్దవడుగూరు మండలముజరిగిన విదానం02.02.2026 వ తేది రాత్రి 10.30 గంట సమయంలో శింగనమల మండలము, తరిమెల గ్రామములో దండోరా నల్లప్ప అతనికి ఇద్దరు భార్యలు, ఇతని వనిపోయిన తర్వాత ఇతనికి చెందిన భూమి మరియు ఇల్లు విషయం తన చిన్న భార్య అయిన దండోరా ఎల్లమ్మ మరియు ఇతని చిన్న కుమారుడు దండోరా అంబేద్కర్ అలియాస్ చిన్న లు నల్లప్ప కు చెందిన పెద్ద భార్య లక్ష్మి దేవి ఆమె కుమారులకు తెలియకుండ ఎల్లమ్మ ఆమె పేరు మీద భూమి, ఇల్లు మార్చుకున్నారు అని ఆ విషయంలో లక్ష్మి దేవి, దండోరా మాదిగ జగ్జీవన్ రామ్ అలియాస్ మోహన్, దండోరా ఓంకార్ అలియాస్ పెట్టి మరియు అతని స్నేహితులు అయిన శ్రీనివాసులు, సాయి కిరణ్ లు కలిసి కోడవలతో ఎల్లమ్మ ఆమె కుమారుడు దండోరా అంబేద్కర్ ను ఇస్తానుసరము నరికి చంపినారు

అరెస్ట్ వివరాలు:అనంతపురము ఎస్పి పి. జగదేశ్ ఆదేశాల మేరకు శింగనమల సి ఐ అయిన శ్రీ +. కౌలుట్లయ్య, శింగనమల ఎస్.ఐ. శ్రీ పి. విజయ్ కుమార్, మరియు నిబ్బంది నిన్నటి దినం అనగా 18.02.2026 వ తేది రాబడిన సమాచారము మేరకు సాయంత్రం 04 గంటల సమయం లో పాత కల్లూరు-తరిమెల రోడ్డు ప్రక్కన, ఎలెక్ట్రికల్ సబ్-స్టేషన్ ఎదురుగా పై తెలిపిన ముద్దాయిలను అరెస్టు చేయడమైనది.

# ఎన్నికల హామీ అమలు -- కదిరిగేట్ నిర్వాసితులకు ₹10.74 కోట్ల చెల్లింపు



ధర్మవరం, ఫిబ్రవరి 19 (అనంత ప్రభ)

ధర్మవరం నియోజకవర్గ అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తున్న ధర్మవరం ఎమ్మెల్యే, రాష్ట్ర వైద్య మరియు ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ గారి నాయకత్వంలో కూటమి ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేస్తూ ముందుకు సాగుతోందని మంత్రి నియోజకవర్గ ఇన్చార్జ్ హరీష్ బాబు తెలిపారు. ధర్మవరం అభివృద్ధికి అత్యంత కీలకమైన కదిరి గేట్ ఫ్లైఓవర్ నిర్మాణం గతంలో జరిగిన నిర్లక్ష్య పాలన కారణంగా నిలిచిపోయిందని, ముఖ్యంగా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ పాలకుల నిర్లక్ష్యంతో నిర్మాణ పనులు తీవ్రంగా ఆలస్యమయ్యాయని ఆయన విమర్శించారు. ఈ పరిస్థితిని పూర్తిగా మార్చేందుకు మంత్రి సత్య కుమార్ యాదవ్ కట్టుబడి ఉన్నారని స్పష్టం చేశారు. 2024 సార్వత్రిక ఎన్నికల సమయంలో ఫ్లైఓవర్ నిర్మాణానికి సంబంధించి నిర్వాసితుల సమస్యలను పరిష్కరించి వారికి న్యాయం చేస్తానని మంత్రి సత్య కుమార్ యాదవ్, ప్రజలకు హామీ ఇచ్చారని, గెలుపొందిన తరువాత ఆ హామీని నిలబెట్టుకుంటూ బాధితులకు పూర్తి న్యాయం చేయడం ప్రారంభించారని హరీష్ బాబు తెలిపారు. ఆ హామీ అమలులో భాగంగా 2025--2026 ఆర్థిక సంవత్సరంలో మొత్తం ₹10,74,43,588 రూపాయలను నిర్వాసితులకు ప్రభుత్వం జమ చేయడం జరిగిందని పేర్కొన్నారు. ప్రజలకు ఇచ్చిన మాటను నిలబెట్టుకోవడంలో మంత్రి సత్య కుమార్ యాదవ్ చూపుతున్న నిబద్ధతకు ఇది నిదర్శనమని అన్నారు. ఈ మొత్తం (2025--2026): ₹10,74,43,588 చెల్లింపులతో నిర్వాసితుల సమస్యలు పరిష్కార దిశగా అడుగులు పడగా, ఫ్లైఓవర్ నిర్మాణ పనులు కూడా వేగవంతంగా కొనసాగుతున్నాయని తెలిపారు. ధర్మవరం ప్రజల సంక్షేమం మరియు మౌలిక సదుపాయాల అభివృద్ధి పట్ల మంత్రి సత్య కుమార్ యాదవ్ గారు చూపుతున్న నిబద్ధత ప్రజలకు నమ్మకం కలిగిస్తోందని, ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని ఒక్కొక్కటిగా నెరవేర్చుతూ అభివృద్ధి పథంలో ధర్మవరం ను ముందుకు తీసుకెళ్తున్నారని హరీష్ బాబు పేర్కొన్నారు. అభివృద్ధి, న్యాయం, పారదర్శకత అనే లక్ష్యాలతో ముందుకు సాగుతున్న ప్రభుత్వం ప్రజల ఆశయాలను నెరవేర్చడంలో కట్టుబడి ఉందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఓబులేష్, సోమ్లా నాయక్, భాస్కర్ రెడ్డి, స్థానిక ప్రజలు, తదితరులు పాల్గొన్నారు

# మంత్రి లోకేష్ తో ఆత్మీయ విందులో పాల్గొన్న దగ్గుపాటి ఫ్యామిలీ



అనంతపురం, ఫిబ్రవరి 19 (అనంత ప్రభ)

అనంతపురం ఐటీ, విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ తో ఆత్మీయ విందు జీవితంలో మర్చిపోలేని జ్ఞాపకంగా ఉంటుందని.. అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. అసెంబ్లీ సమావేశాల సందర్భంగా ఉండవల్లి నివాసంలో ఉమ్మడి అనంతపురం జిల్లా కూటమి నేతలకు మంత్రి నారా లోకేష్ విందు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్, ఆయన సతీమణి శ్రీలక్ష్మి, కూతురు అశ్రిత పాల్గొన్నారు. ఎమ్మెల్యే కుటుంబసభ్యులకు లోకేష్ ఎంతో ప్రేమగా ఆహ్వానం పలికారు. అనంతరం అందరు ప్రజాప్రతినిధుల కుటుంబసభ్యులతో కలిసి ఆత్మీయ విందులో పాల్గొన్నారు. భోజనం చేస్తున్న సమయంలో లోకేష్ గారు ప్రతి ఒక్కరితో ఆత్మీయంగా పలుకరించారు. దగ్గుపాటితో పాటు ఆయన సతీమణి, కూతురును ప్రత్యేకంగా పలుకరించారు. అశ్రిత ఏం చదువుతున్నావ్, ఫ్యూచర్ ప్లాన్స్ ఏంటి.. తమ్ముడు ఎలా ఉన్నాడు.. చదువు బాగా సాగుతోందా అంటూ లోకేష్ ఆరా తీశారు. రాజకీయాలకు అసలు ఏమాత్రం సంబంధం లేకుండా ఒక కుటుంబసభ్యునిలా పలుకరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ మాట్లాడుతూ తనకు ఊహ తెలిసినప్పటి నుంచి రాజకీయాల్లో ఇంత ఆప్యాయత పంచే నాయకుడిని చూడలేదన్నారు. గతంలో చాలా సార్లు చాలా మంది నేతలతో విందు, ఇతర కార్యక్రమాల్లో పాల్గొన్నానని.. కానీ ఇది మాత్రం తనకు ఎప్పటికీ గుర్తుండిపోతుందన్నారు. మా కుటుంబసభ్యులు కూడా మంత్రి లోకేష్ పలుకరించే తీరు చూసి ఆశ్చర్యపోయారన్నారు. ఆయన భవిష్యత్ లో గొప్ప నాయకుడవుతారని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు

# జేబీఎన్ న్యూస్ అనంతప్రభ దినపత్రిక నూతన క్యాలెండరు ఆవిష్కరణ





అనంత, ఫిబ్రవరి 19 (అనంత ప్రభ)

అనంతపురం జిల్లా కేంద్రంలోని జేబీఎన్ న్యూస్ అనంత ప్రభ దినపత్రిక 2026 నూతన సంవత్సర క్యాలెండర్ ను అనంతపురం రూరల్ పోలీస్ స్టేషన్, మరియు రెండవ పట్టణ పోలీస్ స్టేషన్ నందు గురువారం రోజున రూరల్ పోలీస్ స్టేషన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ శేఖర్, ఎస్సై చైతన్య స్వరూపిణి... మరియు రెండవ పట్టణ పోలీస్ స్టేషన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీకాంత్, ఎస్సై కరిష్మా, ఏఎస్ఐ గోవిందమ్మ చేతుల మీదుగా నూతన క్యాలెండర్ ఆవిష్కరించారు. నిజాలు నిర్భయంగా వ్రాస్తూ అనంత ప్రభ దినపత్రిక ద్వారా సమాజానికి ప్రజలకు మంచి సందేశాలను అందించాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో రూరల్ పోలీస్ స్టేషన్ సిఐ శేఖర్, ఎస్సై చైతన్య స్వరూపిణి, రెండవ పట్టణ పోలీస్ స్టేషన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీకాంత్, ఎస్సై కరిష్మా, ఏఎస్ఐ గోవిందమ్మ వారికి ఇబ్బంది, జేబీఎన్ న్యూస్ అనంత ప్రభ దినపత్రిక జిల్లా స్టాపర్ త్యాగరాజుపులి, జేబీఎన్ న్యూస్ అనంత ప్రభ దినపత్రిక రాప్తాడు నియోజకవర్గం ఇంచార్జ్ ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.

# అనంతపురం డిటిసిలో ట్రైనీ కానిస్టేబుళ్లతో జిల్లా ఎస్పీ శ్రీ పి జగదీష్ సమావేశం



అనంతపురం, ఫిబ్రవరి 19 (అనంత ప్రభ)

అనంతపురం జిల్లా పోలీస్ డిటిసిలో శిక్షణ పొందుతున్న 101 మంది ట్రైనీ కానిస్టేబుళ్లతో జిల్లా ఎస్పీ శ్రీ పి జగదీష్ ఈరోజు సమావేశమయ్యారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని శిక్షణలో భాగం చేయాలనే లక్ష్యంతో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన నూతన కంప్యూటర్ ల్యాబ్‌ను ఆయన ప్రారంభించారు. ఈ ల్యాబ్ ద్వారా శిక్షణార్థులు సైబర్ అవగాహన, డిజిటల్ రికార్డులు, నూతన పోలీసింగ్ విధానాలపై ప్రాక్టికల్ పరిజ్ఞానం పొందగలరని ఎస్పీ గారు పేర్కొన్నారు. శిక్షణార్థుల వసతులపై ప్రత్యేక శ్రద్ధ చూపిన ఎస్పీ గారు వసతి గృహాలు, భోజనశాల, పరిశుభ్రత తదితర అంశాలను పరిశీలించారు. భోజనం నాణ్యతను స్వయంగా తనిఖీ చేసి, శిక్షణార్థులతో కలిసి భోజనం చేయడం ద్వారా వారిలో ఆత్మీయతను పెంపొందించారు. భోజనం రుచి చూసి ఆహారం నాణ్యతపై సంతృప్తి వ్యక్తం చేశారు. పరిశుభ్రత, పోషకాహారం ప్రమాణాలు కచ్చితంగా పాటించాలని ఆదేశించారు. శిక్షణార్థుల ఆరోగ్యం మరియు శ్రేయస్సు పోలీసు శాఖకు అత్యంత ప్రాధాన్యత అని పేర్కొన్నారు

అనంతరం... శిక్షణార్థులతో నిర్వహించిన ముఖాముఖి సమావేశంలో ఇండోర్ మరియు ఔట్‌డోర్ శిక్షణా కార్యక్రమాల పురోగతిని ఎస్పీ గారు అడిగి తెలుసుకున్నారు. తరగతుల నిర్వహణ, ఫిజికల్ ట్రైనింగ్, డ్రిల్, చట్టాలపై అవగాహన వంటి అంశాలపై శిక్షణార్థులతో చర్చించారు. వారు ఎదుర్కొంటున్న సమస్యలను నేరుగా డిటిసి డీఎస్పీ దృష్టికి తీసుకురావాలని సూచిస్తూ, స్వేచ్ఛగా అభిప్రాయాలు వ్యక్తం చేయడానికి అవకాశం కల్పించారు. శిక్షణతో పాటు మంచి ప్రవర్తన, క్రమశిక్షణ, ప్రజల పట్ల మర్యాద, చట్టపరమైన అవగాహన వంటి అంశాలు ప్రతి కానిస్టేబుల్‌కు అత్యంత ముఖ్యమని ఎస్పీ గారు పేర్కొన్నారు. సమాజానికి సేవ చేయడం పోలీస్ విభాగపు ప్రధాన బాధ్యత అని, చట్ట పరిధిలో ప్రజలకు ఉపయోగపడే విధంగా పని చేయాలని దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో డిటిసి డిఎస్పి సూర్యనారాయణ రెడ్డి, సిఐ యువరాజు, ఆర్ ఐ లు మధు, పవన్ కుమార్, పలువురు ఎస్ఐలు, ఆర్ఎస్ఐలు మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## అగాపే వృద్ధాశ్రమంలో అన్నదానం



యాడికి, ఫిబ్రవరి 19 (అనంత ప్రభ )

యాడికి మండల కేంద్రములోని రాఘవేంద్ర కాలనీలోగల అగాపే వృద్ధాశ్రమంలో ఉక్కిసల లక్ష్మీదేవి 4వ వర్ధంతి సందర్భంగా ఆమె కుటుంబ సభ్యులు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. లక్ష్మీదేవి పెద్ద కుమారుడు నాగయ్య, ఆయన భార్య కిట్టమ్మ, చిన్న కుమారుడు వెంకటరమణ, ఆయన భార్య ఓబులమ్మ, మనవళ్లు వెంకటరమణ, రాంప్రసాద్, హరికృష్ణ, మనవరాళ్లు తదితర కుటుంబ సభ్యులు ఆశ్రమాన్ని సందర్శించి, అక్కడ నివసిస్తున్న వృద్ధులు, నిరాశ్రయులకు స్వయంగా భోజనాలు సిద్ధం చేసి అన్నదానం చేశారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు ఆశ్రమాన్ని ప్రేమించి సేవా భావంతో కార్యక్రమం నిర్వహించడం అభినందనీయమని ఆశ్రమ ఫౌండర్ బత్తల ప్రసాద్ తెలిపారు. అలాగే ఆశ్రమంలోని వృద్ధులు, నిర్వాహకులు కుటుంబ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు

## విద్యార్థుల క్రీడాభివృద్ధికి అదాని సిమెంట్ సంస్థ సహకారం



యాడికి, ఫిబ్రవరి 19 (అనంత ప్రభ )

యాడికి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం యాడికి మండలం బోయరెడ్డిపల్లి సమీపంలోని అదాని సిమెంటు సంస్థ సి.ఎస్.ఆర్ ఉద్యోగి రామ్ రాజ్ విద్యార్థుల కోసం క్రీడా సామాగ్రిని అందజేశారు. ఈ సందర్భంగా క్రికెట్ బ్యాట్లు, హెల్మెట్‌లు, వికెట్లు, వాలీబాల్స్, నెట్‌లు, టీషర్ట్స్ తదితర క్రీడా పరికరాలను పాఠశాల సిబ్బందికి అందజేశారు. పాఠశాలలో క్రీడలపై ఆసక్తి కలిగిన విద్యార్థులు ఉన్నప్పటికీ సరిపడా క్రీడా సామాగ్రి లేకపోవడంతో గతంలో ఏపీటీఎఫ్ రాష్ట్ర కౌన్సిలర్ శ్రీనివాస్ యాదవ్ ఈ విషయాన్ని సిమెంట్ ఫ్యాక్టరీ యాజమాన్యం దృష్టికి తీసుకెళ్లి సహాయం చేయాలని కోరారు. దీనికి స్పందించిన అదాని సిమెంట్ సంస్థ పాఠశాలకు అవసరమైన క్రీడా మెటీరియల్‌ను అందజేసింది. ఈ సందర్భంగా శ్రీనివాస్ యాదవ్ రామ్ రాజ్‌ను శాలువాతో సత్కరించి, భవిష్యత్తులో కూడా పాఠశాలకు మరిన్ని సహాయ సహకారాలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు సీతారామాంజనేయులు, రవికుమార్, వారిస్, పీడీలు చంద్రకళ, శివశంకర్, రాజు రాజశేఖర్ నాయుడు, శ్రీదేవి, జయలక్ష్మి, మంజుల, వాణి తదితరులు పాల్గొన్నారు

## యాడికిలో ఘనంగా ఛత్రపతి శివాజీ జయంతి వేడుకలు



యాడికి. ఫిబ్రవరి 19 (అనంత ప్రభ)

యాడికి మండల కేంద్రంలో ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి ఆలయం వద్ద శివాజీ మహారాజ్ చిత్రపటానికి పూజలు నిర్వహించి, హిందూ సంఘాల ఆధ్వర్యంలో ఊరేగింపు చేపట్టారు. ఊరేగింపు కార్యక్రమంలో హిందువులు,యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొని శివాజీ మహారాజ్‌కు జై అంటూ నినాదాలు చేశారు. శివాజీ మహారాజ్ ధైర్యసాహసాలు, దేశభక్తి, ధర్మ పరిరక్షణ కోసం చేసిన సేవలను వక్తలు ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఈ కార్యక్రమం ద్వారా యువతలో దేశభక్తి, ధర్మసంరక్షణ భావాలు మరింత పెంపొందించాలని నిర్వాహకులు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పామిశెట్టి రఘు, పొట్టే గంగాధర్, వద్ది రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు

## నేడు టెంకాయల వేలం, ఆలయ హుండీ లెక్కింపు

యాడికి, ఫిబ్రవరి 19 (అనంత ప్రభ)

యాడికి మండల కేంద్రములోని శ్రీ శివలక్ష్మి చెన్నకేశవ స్వామి ఆలయంలో బ్రహ్మోత్సవాల సందర్భంగా టెంకాయల వేలం పాటను నేడు ఉదయం 10 గంటలకు ఆలయ ప్రాంగణంలో నిర్వహించనున్నట్లు ఆలయ ఈవో దుర్గాప్రసాద్ తెలిపారు. వేలంపాటలో పాల్గొనదలచిన ఆసక్తి గల వారు రూ. 5,000 డిపాజిట్ చెల్లించి పాల్గొనవచ్చని ఆయన పేర్కొన్నారు. అదేవిధంగా మధ్యాహ్నం ఆలయ హుండీ లెక్కింపును నిర్వహించనున్నట్లు ఈవో తెలిపారు. భక్తులు, ప్రజాప్రతినిధులు, ఆలయ సిబ్బంది సమక్షంలో హుండీ లెక్కింపు కార్యక్రమం పారదర్శకంగా చేపట్టనున్నట్లు ఆయన స్పష్టం చేశారు. బ్రహ్మోత్సవాల సందర్భంగా ఆలయానికి భక్తులు భారీగా తరలివస్తుండటంతో భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పించేందుకు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఆలయ అధికారులు, కమిటీ సభ్యులు తెలిపారు

## ఆదర్శ పాఠశాలల్లో 6వ తరగతి ప్రవేశాలకు నోటిఫికేషన్ విడుదల

యాడికి, ఫిబ్రవరి 19 (అనంత ప్రభ )

రాష్ట్ర వ్యాప్తంగా ఆదర్శ పాఠశాలల్లో 2026, 27 విద్యా సంవత్సరానికి సంబంధించి 6వ తరగతి ప్రవేశాల కోసం నోటిఫికేషన్ విడుదలైంది. ఈ ప్రవేశాలకు ఏదైనా గుర్తింపు పొందిన పాఠశాల నుంచి ప్రస్తుతం 5వ తరగతి చదువుతున్న విద్యార్థులు అర్హులు. ఆసక్తి గల విద్యార్థులు ఈ నెల 23 నుంచి మార్చి 31 వరకు ఆన్లైన్‌లో దరఖాస్తులు నమోదు చేసుకోవాలని అధికారులు సూచించారు. దరఖాస్తు చేసిన విద్యార్థులకు ఏప్రిల్ 12వ తేదీన సంబంధిత ఆదర్శ పాఠశాలల్లో ప్రవేశ పరీక్షలు నిర్వహించనున్నట్లు తెలిపారు. పరీక్ష ద్వారా మెరిట్ ఆధారంగా విద్యార్థుల ఎంపిక జరుగుతుందని పేర్కొన్నారు. ప్రవేశ పరీక్ష , దరఖాస్తు విధానం, అర్హతలు, పరీక్ష కేంద్రాలు తదితర పూర్తి వివరాల కోసం సంబంధిత ఆదర్శ పాఠశాలలను సంప్రదించాలని అధికారులు కోరారు

## విజన్ పాఠశాలలో ఘనంగా ఛత్రపతి శివాజీ జయంతి వేడుకలు







యాడికి, ఫిబ్రవరి19 ( అనంత ప్రభ)

యాడికి మండల కేంద్రములోని విజన్ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్‌లో ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శివాజీ మహారాజ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో విజన్ పాఠశాల విద్యార్థులు శివాజీ జీవిత చరిత్ర, ఆయన వీరత్వ గాథలు, దేశభక్తి గురించి ప్రసంగాలు చేసి అందరినీ ఆకట్టుకున్నారు. ముఖ్యంగా మూడవ తరగతి విద్యార్థి హేమచంద్ర శివాజీ మహారాజ్ జీవితం, యుద్ధ నైపుణ్యం, ధైర్యసాహసాలపై చేసిన ప్రసంగం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ సందర్భంగా విజన్ విద్యాసంస్థల కరస్పాండెంట్ విశ్వనాథ్ మాట్లాడుతూ మొఘల్ సామ్రాజ్యం హిందుస్తాన్‌ను ఆక్రమించుకుంటున్న కాలంలో శివాజీ మహారాజ్ ఒక నిప్పు కణికలాగా ఎదిగి గిరిల్లా యుద్ధ తంత్రంతో వీరోచితంగా పోరాడి భారతదేశ శక్తిని ప్రపంచానికి చాటి చెప్పారని అన్నారు. ఆయన పరమత సహనంతో వ్యవహరించిన మహానాయకుడని, పరాయి స్త్రీల పట్ల గౌరవంగా నడుచుకోవడం ద్వారా సమాజానికి ఆదర్శంగా నిలిచారని తెలిపారు. తన సైన్యంపై అపారమైన శ్రద్ధ చూపుతూ ధైర్యం, అంకితభావం, క్రమశిక్షణతో విజయాలను సాధించిన వీరుడిగా శివాజీ నిలిచారని అన్నారు. శివాజీ మహారాజ్ జీవితాన్ని స్ఫూర్తిగా తీసుకొని విద్యార్థులు ధైర్యంగా కష్టపడి లక్ష్యాలను సాధించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో విజన్ పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు

## యాడికి మండల పంచాయతీ అభివృద్ధి అధికారుల సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక



యాడికి, ఫిబ్రవరి 19 (అనంత ప్రభ)

యాడికి మండలంలోని పంచాయతీ అభివృద్ధి అధికారులు (పంచాయతీ కార్యదర్శులు) తమ సమస్యలు, వత్తిడీలు, ఉద్యోగ సంబంధిత అంశాల పరిష్కారం కోసం ఐక్యంగా ముందుకు వచ్చి మండల స్థాయి సంఘాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సంఘానికి నూతన కార్యవర్గాన్ని ఎన్నిక చేశారు. సంఘానికి అధ్యక్షుడిగా చందన పంచాయతీ అభివృద్ధి అధికారి వి. వెంకటరాజు, ఉపాధ్యక్షుడిగా లక్షుంపల్లి పంచాయతీ అభివృద్ధి అధికారి సురేష్, కోశాధికారిగా కోనుప్పలపాడు పంచాయతీ అభివృద్ధి అధికారి ఎం. రామిరెడ్డిలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఎన్నికైన వారు మాట్లాడుతూ పంచాయతీ అభివృద్ధి అధికారుల సమస్యల పరిష్కారానికి సంఘం ద్వారా సమిష్టిగా కృషి చేస్తామని, ఉద్యోగ భద్రత, పని భార తగ్గింపు, సౌకర్యాల మెరుగుదల అంశాలపై ప్రభుత్వానికి విన్నవించనున్నట్లు నూతన కార్యవర్గ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర యూనియన్ ఈ సి సభ్యులు శ్రీ సాయి అరుణ్ కుమార్, కమిటీ సభ్యులు వెంకటరామిరెడ్డి, మహేశ్వర్ రెడ్డి, సుమలత, నవనీత్ తదితరులు పాల్గొని నూతన కార్యవర్గ సభ్యులు అభినందించారు

## గుమ్మేపల్లి గ్రామపంచాయతీ అభివృద్ధి కోసం గౌరవ శాసనసభ్యురాలు బండారు శ్రావణి వినతి పత్రం



శింగనమల, ఫిబ్రవరి 19 (అనంత ప్రభ )

గుమ్మేపల్లి గ్రామం పంచాయతీ అభివృద్ధి కోసం అసెంబ్లీ ప్రాంగణం దగ్గర శిశీగనమల గౌరవ శాసన సభ్యురాలు బండారు శ్రావణిశ్రీ రాష్ట్ర పంచాయతీరాజ్ ఛాంబర్ కార్యనిర్వాక కార్యదర్శి దేగల కృష్ణమూర్తి పలు సమస్యల మీద గౌరవ శాసన సభ్యురాలకు వినతి పత్రం సమర్పించడం జరిగింది. ఈ సందర్భంగా గౌరవ శాసన సభ్యురాలుకు గుమ్మేపల్లి గ్రామపంచాయతీలో ఏకుల నాగేపల్లి గ్రామానికి వెళ్లాలంటే కళ్ళు మడి ఇల్లూరు మీదుగా 11 కిలోమీటర్లు దూరం ఉన్నందున గుమ్మేపల్లి నుండి ఏకులాగే పల్లికి లింకు రోడ్డు మూడు కిలోమీటర్లు ఉన్నందున లింక్ రోడ్డు ఏర్పాటు చేయాలని అలాగే ఏకుల నాగేపల్లి లో గత 35 సంవత్సరాల నుండి డ్రైనేజ్ సమస్య ఉన్నందున గ్రామంలో డ్రైనేజ్ కాలువలు ఏర్పాటు చేయాలని గుమ్మేపల్లి గ్రామంలో కమ్యూనిటీ హాల్ ఏర్పాటు చేయాలని కళ్ళుమడి నుండి గుమ్మేపల్లి మీదుగా పాపిని పాల్యం వరకు బిటి రోడ్డు పూర్తిగా దెబ్బతిన్నదని రోడ్డును మరమ్మతులు చేయాలని చేయాలని గుమ్మేపల్లి గ్రామపంచాయతీలోని ఏ కుల నాగేపల్లి గ్రామం నుంచి ఇల్లూరు గ్రామం వరకు గత మన తెలుగుదేశం ప్రభుత్వంలో అర్ధాంతరంగా బీటీ రోడ్డు నిలిచిపోయినదని ఇంతవరకు వాటిని ఏర్పాటు చేయలేదని ఇప్పుడు బీటీ రోడ్డు ఏర్పాటు చెయ్యాలని గౌరవ శాసన సభ్యురాలకు వినతిపత్రం సమర్పించడం జరిగింది ఈ సమస్యలపై గౌరవ శాసన సభ్యురాలు స్పందిస్తూ అన్ని సమస్యలు పరిష్కరించడానికి కృషి చేస్తానని హామీ ఇవ్వడం జరిగింది అని ఆయన తెలియజేశారు

## అతి త్వరలో పద్మశ్రీ మందాకృష్ణ మాదిగకాలనీ ఏర్పాటు. యం. ఆర్. పి. ఎస్. దాస్



అనంతపురం, ఫిబ్రవరి 19 (అనంత ప్రభ)

అనంతపురం ఈరోజు 19.02.2026న గా" పద్మ శ్రీ మంద కృష్ణ మాదిగ గారి అనంతపురం. అనంతపురం రావడం ముఖ్యంగా అనంతపురం రూరల్ కురుగుంట గ్రామంలో 41/1 లెటర్ లో 171 మంది ప్రభుత్వం పట్టాలిచ్చిన క్రమంలో " పద్మ శ్రీ మంద కృష్ణ మాదిగ " గారి కాలనీ లో పట్టాలు పంపిణీ కార్యక్రమంలో ముందుగా పరిటాల సునీతమ్మ గారు ఎమ్మార్పీఎస్ కార్యకర్తలకు సహాయం చేసింది .కావున మొదటి ఆమె తేదీని తీసుకొని నాకు విషయం చెప్పండి. నేను ఎన్ని కార్యక్రమాలు ఉన్నా పట్టాల పంపిణీ కార్యక్రమానికి వస్తాను ఈ మాట చెప్పటానికే నేను ఇంత దూరం వచ్చాను.ఎందుకంటే కార్యకర్తలు తేది అడుగుతున్నందున మీ అందరి సమక్షంలో మాట ఇస్తున్నాను. నా మాటఖచ్చితంగా మీటింగ్ ముగించి కర్నూలు కు వెళ్ళారు.

అదే క్రమంలో మన తమ్ముడు మడకశిర యం. యల్. ఏ.గారైన, మడకశిర యం. యల్. ఏ.రాజు గారిని , మన చెల్లి శింగనమల యం. యల్. ఏ.గారైన శ్రావణి గారిని కూడా పట్టాల పంపిణీ కార్యక్రమానికి ఆహ్వానించమని చెప్పారు.

ఈ కార్యక్రమంలో బి. సి. ఆర్ . దాస్, అమర్, దబ్బల శ్రీరాములు, పెద్దోఓబులేసు, సీఎం నరసింహులు, తాడిమరి నాగరాజు, టి శంకర్, జ్యోతి ఆర్ట్స్ రాము, దీక్షిత్ ,నాగమ్మ, సప్లయర్ శివ ,శాంతి ,పద్మావతి, జిల్లా అధ్యక్షులు హరి ,ముఖ్యఅతిథిగా బేకరీ గంగాధర్, శ్రీకాంత్, దొడ్డప్ప ,కదిరప్ప, మంజు ,సవారప్ప , పెనుకొండ రామాంజీ ,ఎర్రి స్వామి ఇతర దళిత నాయకులు ఈ సమావేశం లో పాలుగోన్నారు

## బండారు శ్రీనివాసుల ను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి



అనంతపురం, రూరల్ ఫిబ్రవరి 19 (అనంత ప్రభ)

అనంతపురం రూరల్ మండలం ఇటుకులపల్లి గ్రామానికి చెందిన బండారు శ్రీనివాసులు ఇటీవల అనారోగ్య పరిస్థితుల వల్ల గుండె శస్త్ర నిమిత్తం అనంత లోనే మార్క్ ఆసుపత్రిలో లో చికిత్స పొందుతున్నారు. విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి అనంతపురంలోని మార్క్ ఆసుపత్రికి కి వెళ్లి శ్రీనివాసులు ను పరామర్శించారు. అనంతరం శ్రీనివాసులు ఆరోగ్యం పరిస్థితిపై డాక్టర్లను సమస్యను అడిగి తెలుసుకున్న అనంతరం బండారు శ్రీనివాసుల కు మెరుగైన వైద్యం అందించాలని మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి డాక్టర్లను కోరారు.

## ఛత్రపతి శివాజీ గారి జన్మదినం




అనంతపురం, ఫిబ్రవరి 19 (అనంత ప్రభ)

అనంతపురం మార్కెట్ యార్డ్ చైర్ పర్సన్ బల్లా పల్లవి రాష్ట్ర కార్యదర్శి బుగ్గయ్య చౌదరి గారు మాజీ కార్పొరేటర్ సరిపూటి రమణా గారి ఆధ్వర్యంలో హౌసింగ్ బోర్డు ఆంజనేయ స్వామి ఆలయం లో వున్న ఛత్రపతి శివాజీ విగ్రహం కు పూలమాలలు వేసి ఘనంగా వేడుకలు నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు నారాయణస్వామి యాదవ్ మణికంఠ బాబు ఎన్బికె నారాయణస్వామి నాగరాజు నాయుడు అధ్యక్షులు పూల భాష చెర్లోపల్లి రామకృష్ణ సాకే నాగభూషణం స్టూడియో రాజు నవీన్ దినేష్ తదితరులు పాల్గొన్నారు

ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ హిందూ సామ్రాజ్యం కోసం మొగల్ రాజులతో యుద్ధం చేసి హైందవ సామ్రాజ్యం స్వపించాడు అన్నారు

## ప్రతి లేఅవుట్ క్రమబద్ధీకరణ కావాలి... సమస్యల పరిష్కారమే లక్ష్యంగా గ్రీవెన్స్...




అనంతపురం, ఫిబ్రవరి 19 (అనంత ప్రభ)

అనంతపురం ప్రతి ఫ్లాట్ కొనుగోలుదారుడికి మెరుగైన సేవలు అందించాలి...

అక్రమ లేఅవుట్లు వేస్తే కఠిన చర్యలు...

నగరంలో పింక్ టాయిలెట్ల స్విమ్మింగ్ పూల్, ఫుడ్ కోర్ట్ ఏర్పాటుకు చర్యలు...

అహుడ చైర్మన్ శ్రీ టి.సి.వరుణ్ గారు, జాయింట్ కలెక్టర్ శ్రీ విష్ణు చరణ్ గారు గురువారము నిర్వహించిన గ్రీవెన్స్ లో అర్జీల స్వీకరణ...

ఈ కార్యక్రమంలో సెక్రటరీ శ్రీ రామకృష్ణారెడ్డి, ప్లానింగ్ ఆఫీసర్ శ్రీ కే.ఎం డి.ఇషాక్, ఎగ్జిక్యూట్ ఇంజనీర్ శ్రీ దుష్యంత్, డి.ఈ శ్రీ రేవంత్, జే పి ఓ.శ్రీ హరీష్ చౌదరి, పబ్లిక్ హెల్త్ డిపార్ట్మెంట్ ఎగ్జిక్యూట్ ఇంజనీర్ శ్రీ సూర్యనారాయణ, శ్రీమతి జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

## మందకృష్ణ మాదిగను సన్మానించిన యాడికి ఎమ్మార్పీఎస్ నాయకులు



యాడికి, ఫిబ్రవరి 19 (అనంత ప్రభ )

అనంతపురం జిల్లాకు విచ్చేసిన పద్మశ్రీ మందకృష్ణ మాదిగ గారిని యాడికి మండల ఎమ్మార్పీఎస్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు పాతకుట్ల బాలు మాదిగ ఆధ్వర్యంలో పుష్పగుచ్ఛం అందజేసి గౌరవాభివందనం చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల ఉపాధ్యక్షుడు నల్లప్ప మాదిగ, ప్రధాన కార్యదర్శి జానకి రాముడు మాదిగ, గౌరవ అధ్యక్షులు శ్రీనివాసులు మాదిగ, సీనియర్ నాయకులు ఎంపీ పుల్లయ్య మాదిగ, రాజారత్న మాదిగ తదితరులు పాల్గొన్నారు

# 250 ఏళ్ల కంపెనీకి బ్రాండ్ అంబాసిడర్‌గా శ్రీలీల.. రెమ్యునరేషన్ ఎన్ని కోట్లంటే?




కర్ణాటక రాష్ట్ర ప్రభుత్వానికి చెందిన మైసూర్ శాండల్ సోప్‌కు స్టార్ హీరోయిన్ తమన్నా భాటియాను బ్రాండ్ అంబాసిడర్‌గా నియమించడంపై కన్నడ సీమ రగిలిపోతోన్న సంగతి తెలిసిందే. దాదాపు 6.2 కోట్ల పారితోషికంతో తమన్నాకు ఈ బాధ్యతను కట్టబెట్టింది సిద్ధరామయ్య ప్రభుత్వం. అయితే కర్ణాటకలో ఎంతో మంది ప్రముఖులు, ప్రతిభావంతులు ఉండగా పరాయి రాష్ట్రానికి చెందిన నటిని మైసూర్ శాండల్‌కు బ్రాండ్ అంబాసిడర్‌గా నియమించడం వివాదానికి దారి తీసింది. కర్ణాటక సంఘాలు, పార్టీలు, ప్రముఖులు ప్రభుత్వ తీరును తప్పుబడుతున్నారు. ఈ క్రమంలో కర్ణాటకకి చెందిన యువ కథానాయిక శ్రీలీల అదిరిపోయే ఆఫర్ అందుకున్నారు. ఈ వివరాల్లోకి వెళితే..

చేతినిండా సినిమాలతో శ్రీలీల బిజీ ప్రస్తుతం టాలీవుడ్‌లో బిజీగా ఉన్న హీరోయిన్ ఎవరంటే ఖచ్చితంగా వినిపించే పేరు శ్రీలీల. ధమాకాతో లైమ్ లైట్‌లోకి వచ్చిన ఈ ముద్దుగుమ్మ ఆ తర్వాత భగవంత్ కేసరి, గుంటూరు కారం వంటి భారీ బడ్జెట్ సినిమాల్లో అవకాశాలు దక్కించుకుంది. ఇక పుష్ప 2లో కిస్సిక్ సాంగ్‌తో దేశాన్ని ఊపేసి నేషనల్ వైడ్ పాపులర్ అయ్యింది. అందం, అభినయం, డ్యాన్స్‌తో క్రేజీ ఆఫర్లు పట్టేస్తోంది. చాలా చిన్న వయసులోనే బాలీవుడ్ ఆఫర్ కూడా అందుకోవడంతో శ్రీలీల అదృష్టంపై సీనియర్ హీరోయిన్లు, అప్ కమింగ్ హీరోయిన్లు అసూయ పడుతున్నారు. ఏళ్లుగా నిరీక్షిస్తున్న తమ వల్ల కానిది శ్రీలీల ఈజీగా సాధిస్తోందని కుళ్లుకుంటున్నారు.

ఆషికి 3తో బాలీవుడ్‌లోకి బాలీవుడ్ స్టార్ హీరో కార్తీక్ ఆర్యన్ సరసన ఆషికి 3 అనే సినిమా ద్వారా బాలీవుడ్‌లో అడుగుపెడుతున్నారు శ్రీలీల. అనురాగ్ బసు ఈ చిత్రానికి దర్శకుడు. దీపావళి కానుకగా ఈ సినిమాను ప్రేక్షకుల ముందుకు తీసుకురావాలని మేకర్స్ భావిస్తున్నారు. దీనిలో భాగంగా శరవేగంగా సినిమాను పరుగులు పెట్టిస్తున్నాడు అనురాగ్. అయితే అషికి 3 ఇంకా సెట్స్ మీద ఉండగానే శ్రీలీల హిందీలో మరో ఆఫర్ అందుకున్నట్లుగా వార్తలు వస్తున్నాయి. మరో స్టార్ హీరో సిద్ధార్థ్ మల్హోత్రా సరసన శ్రీలీల ఆడిపడనుందట. ఆనంద్ ఎల్ రాయ్ ఈ సినిమాను నిర్మిస్తుండగా.. రాజ్ సాండియాలా దర్శకత్వం వహిస్తారని బీటౌన్ టాక్. అయితే దీనిపై అధికారిక ప్రకటన వెలువడాల్సి ఉంది. ఇక తెలుగులో జూనియర్, మాస్ జాతర, లెనిన్, తమిళంలో పరాశక్తి సినిమాలలో శ్రీలీల నటిస్తున్నారు.

టాప్ బ్రాండ్స్‌కు అంబాసిడర్‌గా సినిమా హిట్, ఫ్లాపులతో సంబంధం లేకుండా శ్రీలీల వరుస అవకాశాలు అందుకుంటున్నారు. ఇక బ్రాండ్ అండార్స్‌మెంట్స్‌తోనూ ఈ ముద్దుగుమ్మ భారీగా సంపాదిస్తోందట. న్యూడ్ స్కిన్ కేర్, అమృత గ్రూప్, ప్రెస్టా వుమెన్స్ వేర్, నీరూస్ తదితర బ్రాండ్స్‌కు శ్రీలీల అంబాసిడర్‌గా వ్యవహరిస్తున్నారు. తాజాగా శ్రీలీల అండార్స్‌మెంట్స్ కెరీర్‌లోనే మైల్ స్టోన్ అనదగ్గ ఆఫర్ వచ్చింది.

శ్రీలీలతో యూకే కంపెనీ డీల్ పర్సనల్ కేర్, కాస్మోటిక్స్, ఫ్రాగ్‌రెన్సెస్ విభాగంలో ప్రపంచంలోని అగ్రగామి సంస్థల్లో ఒకటైన యార్డ్లే లండన్‌కు బ్రాండ్ అంబాసిడర్‌గా ఎంపికయ్యారు. లండన్ కేంద్రంగా పనిచేస్తున్న ఈ కంపెనీకి దాదాపు 255 ఏళ్ల చరిత్ర ఉండగా.. ప్రపంచంలోని అత్యంత పురాతన కంపెనీల్లో ఒకటిగా యార్డ్లేకు పేరుంది. 2009లో యార్డ్లేను భారత కార్పోరేట్ దిగ్గజం విప్రో ఎంటర్‌ప్రైజెస్ కొనుగోలు చేసింది. ఇంతటి చరిత్ర కలిగిన ఈ సంస్థలోని ఫ్రాగ్‌రెన్సెస్ విభాగానికి గాను భారత్‌లో శ్రీలీల ప్రమోట్ చేయనుండటం విశేషం.

పారితోషికం ఎంతంటే? అయితే ఇందుకు గాను శ్రీలీల ఎంత మొత్తంలో పారితోషికం అందుకుంటున్నారన్నది తెలియరాలేదు. ప్రస్తుతం బ్రాండ్ ప్రమోషనింగ్ కోసం రూ.50 లక్షల నుంచి రూ.75 లక్షల మధ్య శ్రీలీల ఛార్జ్ చేస్తుండటంతో ఇది కూడా అదే స్థాయిలో లేదా ఆపైనా ఉండే అవకాశం ఉందని ట్రేడ్ వర్గాలు అంచనా వేస్తున్నాయి. యార్డ్లే నుంచి శ్రీలీల పారితోషికంగా ఎంత మొత్తం వసూలు చేస్తున్నారనే దానిపై త్వరలోనే మరిన్ని వివరాలు తెలిసే అవకాశం ఉంది.




# చిరంజీవికి అలా.. బాలయ్యకు ఇలానా? అల్లు అరవింద్‌నే అడగండి..



మెగా ఫ్యామిలీ, అల్లు కుటుంబానికి మధ్య విభేదాలు తారాస్థాయికి చేరుకొన్నాయనే విషయాల గురించి మీడియాలో ఎక్కువగా చర్చ జరుగుతున్నది. ఈ రెండు కుటుంబాలు నర్మగర్భంగా మాట్లాడే తీరు ఆ వివాదాస్పద అంశానికి బలం చేకూరేలా కనిపిస్తుంటుంది. అయితే సాధారణ ప్రజలకు ఆ కుటుంబాల మధ్య గతంలో ఉన్న సఖ్యత, బంధాలు లేవనే అపోహ మాత్రం ఏర్పడింది. అయితే ఈ విషయాలపై రెండు కుటుంబాలకు ఆప్తుడైన తండేల్ నిర్మాత బన్నీ వాసు వెల్లడించిన వివరాల్లోకి వెళితే..


ఇటీవల కాలంలో అల్లు ఫ్యామిలీకి నందమూరి బాలకృష్ణ అత్యంత చేరువైనట్టు బయట వాళ్లకే కాకుండా సినిమా వర్గాలకు అనిపిస్తుంది. అయితే ఈ క్రమంలో బాలయ్యకు పద్మభూషణ్ అవార్డు రావడంపై అన్ని వర్గాల నుంచి స్పందన వ్యక్తమైంది. అయితే సినీ పరిశ్రమ ఈ సందర్భాన్ని పురస్కరించుకొని భారీ సమావేశాన్ని ఏర్పాటు చేసి.. ఆయనకు సన్మానం చేయాలనే ఆలోచనలో సినిమా పరిశ్రమ ఉందనే వార్త ఫిలిం నగర్‌లో చక్కర్లు కొడుతున్నది.

అయితే బన్నీ వాసును ఈ విషయంపై మెగాస్టార్ చిరంజీవికి పద్మభూషణ్ వస్తే ఎలాంటి సన్మానం చేయలేదు. మెగా హీరోలు, మెగా కుటుంబం పెద్దది అనే ఫీలింగ్ ఇండస్ట్రీలో ఉంది. ఆ సన్మాన కార్యక్రమాన్ని ఎందుకు నిర్వహించలేదని మీడియా అడిగిన ఓ ప్రశ్నకు ఆయన సరైన రీతిలో స్పందించారు.

పద్మ భూషణ్ అవార్డు అందుకొన్నందుకు చిరంజీవికి సన్మానం చేయకపోవడం.. బాలకృష్ణకు చేయాలనే ప్లాన్ చేయడం లాంటి విషయాలను అరవింద్ గారి లాంటి పెద్ద వాళ్లను అడిగితే బాగుంటుంది. అది చాలా పెద్ద విషయం. నా వయసుకు, నా స్థాయికి మాట్లాడే విషయం కాదు. అరవింద్ గారినే అడిగితే మంచింది. ఈ పరిస్థితుల్లో నేను ఏం మాట్లాడినా బాగుండదు. ఆ విషయం గురించి నేను మాట్లాడితే కరెక్ట్ కాదు అంటూ బన్నీ వాసు తప్పించుకొన్నారు.

నంద్యాల వివాదం తర్వాత నాకు, పవన్ కల్యాణ్‌కు మధ్య గ్యాప్ వచ్చిందనే విషయం సరికాదు. అందులో వాస్తవం లేదు. పవన్ కల్యాణ్ మెచ్యూరిటీ లెవెల్స్ వేరేగా ఉంటాయి. ఆయన ఇలాంటి విషయాలను మనసులో పెట్టుకోని చూడరు. ఎవరు ఏం చేస్తున్నారు? ఎవరు ఎలాంటి వారు? అనేది ఆయనకు ఫుల్లుగా క్లారిటీ ఉంది. నా విషయంలో ఆయన బన్నీతో కలిపి చూడరు.పార్టీకి ఏం చేస్తున్నాను? పార్టీ కోసం ఎలా ఉంటున్నారనేది ఆయన చూస్తారు అని బన్నీ వాసు వివరణ ఇచ్చారు.

# మహేష్ బాబు వదిలేసిన 1800 కోట్ల సినిమా.. థియేటర్లు బద్దలయ్యేవి.. ఆ మూవీ ఏంటంటే?

సూపర్ స్టార్ మహేష్ బాబు ప్రస్తుతం ఇండియాస్ బిగ్గెస్ట్ డైరెక్టర్ ఎస్ఎస్ రాజమౌళి దర్శకత్వంలో నటిస్తున్న సంగతి తెలిసిందే. ప్రస్తుతం హైదరాబాద్ లోనే మూడవ షెడ్యూల్ జరుగుతోంది. చిత్రీకరణ విషయంలో మాత్రం జక్కన్న ఎస్. ఎస్. ఎం.బి 29 సినిమాను శరవేగంగా కొనసాగిస్తున్నారు. బాలీవుడ్ స్టార్ బ్యూటీ ప్రియాంక చోప్రా హీరోయిన్ గా నటిస్తున్న విషయం తెలిసిందే. మలయాళం సూపర్ స్టార్ పృథ్వీరాజ్ సుకుమారన్ కీలక పాత్రలో నటిస్తున్నారని తెలుస్తోంది. ఇదిలా ఉంటే మహేష్ బాబు చివరిగా గుంటూరు కారం చిత్రంతో ప్రేక్షకులను అలరించిన సంగతి తెలిసిందే. అది సూపర్ స్టార్ మహేష్ బాబు ఇప్పటివరకు రెగ్యులర్ క్యారెక్టర్లలోనే నటిస్తూ వచ్చారు. కానీ అభిమానులు మాత్రం ఆయనను పవర్ఫుల్ రోల్స్ లో చూడాలని ఎంతగానో ఆశిస్తున్నారు. ఈ క్రమంలోనే మహేష్ బాబు వదిలేసుకున్న 1870 కోట్ల సినిమా గురించి తాజాగా న్యూస్ బయటకు వచ్చింది. ఆ సినిమా చేసి ఉంటే మాత్రం మహేష్ బాబు ఇండియా ను షేక్ చేసే వారిని సినీ ప్రముఖులు అభిప్రాయపడుతున్నారు.

ఇంతకీ ఆ సినిమా ఏంటో తెలిస్తే అందరూ షాక్ అవ్వాల్సిందే. క్రియేటివ్ డైరెక్టర్ సుకుమార్, ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ కాంబినేషన్లో వచ్చిన పుష్ప చిత్రమే కావడం విశేషం. అయితే ఈ సినిమాకు మొదట హీరోగా మహేష్ బాబు అని అనుకున్నట్టుగా ఇప్పుడు తెలుస్తోంది. కానీ మహేష్ బాబు ఆ సినిమాలు వదులుకోవడంతో అల్లు అర్జున్ వద్దకు వెళ్లిందని ఫిల్మ్ సర్కిల్స్ లో గుసగుసలు నడుస్తున్నాయి. ఇక అల్లు అర్జున్ టెర్రిఫిక్ పెర్ఫార్మెన్స్ తో పుష్ప, పుష్ప 2 చిత్రాలు ఎంతటి సెన్సేషన్ క్రియేట్ చేశాయో ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు.

రీసెంట్ గా వచ్చిన పుష్ప 2 చిత్రం ఏకంగా బాక్సాఫీస్ రికార్డులను తిరగరాసింది. 1870 కోట్లు గ్రాస్ కలెక్ట్ చేసి ఇండియాలోనే హైయెస్ట్ గ్రాస్ కలెక్ట్ చేసిన రెండవ సినిమాగా రికార్డు సెట్ చేసింది. బాహుబలి 2 సాధించిన బాక్సాఫీస్ కలెక్షన్లు 1810 కోట్లను దాటేసి మరి ఈ రికార్డును సెట్ చేయడం సెన్సేషన్ గా మారింది. మన వైపు అల్లు అర్జున్ కు పుష్ప పాత్రలో నటించినందుకు ఏకంగా బెస్ట్ యాక్టర్ విభాగంలో నేషనల్ అవార్డు వరించిన సంగతి తెలిసిందే. ఇక నెక్ట్స్ పుష్ప 3 కూడా రాబోతుంది. ఆ పార్ట్ లో విజయ్ దేవరకొండ నటిస్తారని తెలుస్తోంది.

అయితే ఇంతటి సెన్సేషన్ క్రియేట్ చేసిన పుష్ప చిత్రాన్ని మహేష్ బాబు ఎందుకు వదులుకున్నారా అన్నది ఇప్పుడు మిలియన్ డాలర్ క్వశ్చన్ గా మారింది. అయితే పుష్ప చిత్రం ప్రారంభానికి ముందు మహేష్ బాబు ఇంట్లో వరుసగా విషాదాలు నెలకొనడం, గుంటూరు కారం చిత్రం తర్వాత ఎస్ఎస్ రాజమౌళి తో సినిమాకు కమిట్ అవ్వడమే కారణం అని తెలుస్తుంది. ఇక పుష్ప చిత్రమే కాదు, శంభాజీ మహారాజ్ జీవిత కథతో వచ్చిన చావా చిత్రాన్ని కూడా మహేష్ బాబు వదిలేసారంట. ఈ హిస్టారికల్ ఫిలిం లో మహేష్ బాబు నటించిన మాత్రం మరింత బీభత్సం సృష్టించే వారిని ఫ్యాన్స్ అభిప్రాయపడ్డారు. ఇలా తన ముందుకు వచ్చిన రెండు బ్లాక్ బస్టర్ మూవీస్ ను మహేష్ బాబు వదులుకోవడం ఆసక్తికరంగా మారింది. ఎస్. ఎస్. ఎం.బి 29 తో మాత్రం ఇండియన్ బాక్సాఫీస్ రికార్డులను చెల్లాచెదురు చేస్తారని ఫ్యాన్స్ నమ్ముతున్నారు. ఆ ప్రాజెక్టుకు మార్కెట్లోనూ భారీ డిమాండ్ ఉండింది.

# భైరవం మూవీ రివ్యూ అండ్ రేటింగ్

వీపురంలో జమీందార్ వంశానికి చెందిన గజపతి (మనోజ్ మంచు)కి గ్రామంలో పేరు ప్రతిష్టలు ఉన్నప్పటికీ..పేదరికం వెంటాడుతుంటుంది. గజపతికి తన ఊరిలోనే పెద్దరికాన్ని ప్రదర్శించే వరద (నారా రోహిత్), అనాథగా బతికే శ్రీను (బెల్లంకొండ శ్రీను) ప్రాణస్నేహితులుగా ఉంటారు. ఇదిలా ఉండగా, ఆ గ్రామంలోని ఆలయ ధర్మకర్తగా గజపతి నానమ్మ (జయసుధ) ఉంటారు. ఆలయ భూములు కాజేయడానికి మంత్రి (శరత్ లోహితస్య) పన్నాగం పన్నుతాడు.

అనాథ అయినప్పటికీ శ్రీనును కన్నబిడ్డగా ప్రజలు ఎందుకు చూస్తారు? శ్రీనుతో వెన్నెల (అదితి శంకర) లవ్ ట్రాక్ ఎలా సాగింది? గజపతిని భార్య నీలిమ (ఆనంది) ఎలా వేధించింది. భార్య ఒత్తిళ్లకు గజపతి తన మనసును ఎలా మార్చుకొన్నాడు. ప్రాణస్నేహితులుగా ఉండే గజపతి, వరద, శ్రీను మధ్య మంత్రి ఎలా చిచ్చు పెట్టారు. వరద స్నేహం కోసం ప్రాణాలిచ్చేంత ప్రేమ ఉన్న గజపతి తన స్నేహితులకు ఎందుకు ఎదురు తిరిగాడు? వరద, గజపతి, శ్రీను మధ్య విభేదాలు ఎలాంటి పరిస్థితులకు దారి తీశాయి? అనే ప్రశ్నలకు సమాధానమే భైరవం సినిమా కథ.

పోలీస్ ఇన్స్‌పెక్టర్ (సంపత్ రాజ్) తన ఉద్యోగానికి రాజీనామాను పై అధికారికి సమర్పించడంతో సినిమా హై నోట్‌లో మొదలవుతుంది. తన రాజీనామాకు కారణం చెప్పడం మొదలు పెట్టడంతో దేవీ పురంలో ముగ్గురు ప్రాణ స్నేహితుల కథను ఎమోషనల్‌గా దర్శకుడు ప్రారంభించాడు. ముగ్గురు హీరోల ఇంట్రడక్షన్, ఎలివేషన్స్‌ను బాగానే డిజైన్ చేశాడు. ఆ తర్వాత శ్రీను ప్రేమ కథ, వరద, గజపతి ఫ్యామిలీ మధ్య ఉండే అన్యోన్యతను, కథను ఎస్టాబ్లిష్ చేయడానికి కాస్త టైమ్ ఎక్కువగా తీసుకొన్నట్టు అనిపిస్తుంది. ఫస్టాఫ్‌ను రెగ్యులర్, రొటీన్ ఫార్మాట్‌తో నడిపించినప్పటికీ.. ఇంటర్వెల్ ముందు పవర్‌ఫుల్ ఎపిసోడ్‌తో తొలిభాగాన్ని ముగించి సెకండాఫ్‌పై ఆసక్తిని పెంచాడు.

అయితే ముగ్గురు హీరోల మధ్య ఎమోషన్స్, బాండింగ్‌ను బలంగా ఎస్టాబ్లిష్ చేయాల్సి ఉన్నప్పటికీ.. ఆ దిశగా ప్రయత్నం సరిగా చేయలేదనే ఫీలింగ్ కలుగుతుంది. భావోద్వేగంతో చెప్పాల్సిన సన్నివేశాల్లో యాక్షన్ నింపడం వల్ల సినిమాలో సోల్ కాస్త మిస్ అయిందనిపిస్తుంది. ఇలాంటి లోపాలు ఉన్నప్పటికీ.. మామిడితోట సీన్ నుంచి మూవీలో సన్నివేశాలు నెక్స్ రేంజ్‌లోకి వెళ్తాయి. క్లైమాక్స్ సన్నివేశాలను చిత్రీకరించిన తీరు విజయ్ కనకమేడల ప్రతిభ ఎంతో తెలుస్తుంది. సెకండాఫ్‌ను ఇంకాస్త బెటర్‌గా డిజైన్ చేయాల్సిందనే ఫీలింగ్ కలుగుతుంది. నటీనటుల ఫెర్ఫార్మెన్స్ విషయానికి వస్తే.. బెల్లంకొండ శ్రీనివాస్ ఈ సినిమాకు బ్యాక్ బోన్‌గా నిలిచాడు. సినిమాలోని ఎమోషనల్ కంటెంట్‌ను తన పాత్ర ద్వారా బాగా ఎలివేట్ చేశాడు. నటుడిగా మరింత మెచ్యురిటీని చూపించాడు. ప్రీ క్లైమాక్స్ నుంచి క్లైమాక్స్ సన్నివేశాల్లో తనలోని నట విశ్వరూపాన్ని చూపించే ప్రయత్నం చేశాడు. నారా రోహిత్, మనోజ్‌తో పాత్రలతో మమేకమై మంచి బాండింగ్‌ను ఆన్ స్క్రీన్‌పై ఎలివేట్ చేశాడు. ఇక మనోజ్ మంచు నటుడిగా మరో రేంజ్ పెర్ఫార్మెన్స్ చేశాడు. కాస్త విరామం తీసుకొన్నప్పటికీ.. సూపర్ క్యారెక్టర్‌తో రీ ఎంట్రీతో అదరగొట్టాడు. ఇండస్ట్రీలో తన టైమ్ స్టార్ట్ అయిందని గజపతి పాత్ర ద్వారా చాటి చెప్పాడు. నారా రోహిత్ విషయానికి వస్తే.. వరద పాత్రలో హుందాగా కనిపించాడు. తన పాత్రకు ఎంత ఎమోషన్ కావాలి? ఎంత యాక్షన్ కావాలో అంతే సమతుల్యాన్ని పాటించి సటిల్‌గా స్క్రీన్ పై కనిపించాడు. ఇక నాన్నమ్మగా జయసుధ పాత్ర అంతంత మాత్రమేగానే ఉన్నప్పటికీ.. స్క్రీన్ మీద కనిపించినంత సేపు ఆమె ప్రజెన్స్ బాగుంది. ఈ సినిమా కథను నడిపించే పాత్రలో నీలిమగా ఆనంది నటన బాగుంది. కేవలం గ్లామర్ పరంగానే కాకుండా ఆనంది పాత్రల స్వరూపాన్ని, సినిమా కథ దిశను మార్చే పాత్రలో ఒదిగిపోయింది. ఇక నారా రోహిత్ భార్య పాత్రలో పూర్ణిమగా దివ్య పిళ్లై ఎమోషనల్ కంటెంట్‌ను సినిమాకు అందించే విధంగా పెర్ఫార్మ్ చేశారు. వెన్నెల కిషోర్ కామెడీ పెద్దగా వర్క్ కాలేదు. సంపత్ రాజ్, శరత్, అజయ్, ఇతర పాత్రలు సినిమాలో గుర్తుంచుకొనే పాత్రల్లో కనిపించారు.

టెక్నికల్ అంశాల విషయానికి వస్తే.. ఈ సినిమాకు శ్రీ చరణ్ పాకాల మ్యూజిక్ ప్రధానమైన బలంగా మారింది. బ్యాక్ గ్రౌండ్ స్కోర్‌తోనే కాకుండా హీరోల ఇంట్రడక్షన్ సాంగ్ సంక్రాతి పాట, అలాగే వెన్నెల, గిచ్చు గిచ్చు సాంగ్ ఆడియో పరంగా ఫుల్ జోష్‌ను కలిగిస్తే.. తెర మీద అదే జోష్‌ను చూపించారు. ఇక ఈ సినిమాలో మంచి మాస్ యాక్షన్ ఎపిసోడ్స్ ఉన్నాయి. వాటితో గ్రామంలోని వాతవరణాన్ని హరి కె వేదాంతం చక్కగా, చాలా సహజంగా చిత్రీకరించాడు. కేకే రాధామోహన్ ఈ మూవీని రాజీ లేకుండా మంచి క్వాలిటీతో సినిమాను అందించారు. ప్రొడక్షన్ వాల్యూస్ హై స్టాండర్డ్‌లో ఉన్నాయి. కంటెంట్‌పై మరింత దృష్టిపెట్టి ఉంటే బెస్ట్ మాస్ యాక్షన్ మూవీ అయి ఉండేదనిపిస్తుంది. తమిళంలో సూపర్ హిట్ అయిన గరుడన్ సినిమాకు భైరవం రీమేక్. ఈ సినిమాలో అన్ని రకాలు ఎమోషన్స్ ఉంటాయి. కొన్ని చోట్ల భావోద్వేగాలు లోపించాయి. యాక్షన్ పార్ట్ సినిమా ఫ్లేవర్‌ను మార్చేసింది. పాటల బాగున్నప్పటికీ వాటి ప్లేస్‌మెంట్ సరిగా లేకపోవడం వల్ల మంచి ఫ్లోలో వెలుతున్న స్టోరికి బ్రేకులు వేశాయా? అనిపిస్తుంది. ఈ సినిమా పక్కా మాస్ ఎంటర్‌టైనర్. బెల్లంకొండ శ్రీను, నారా రోహిత్, మనోజ్ మంచు ఫెర్ఫార్మెన్స్ ఈ సినిమాకు హైలెట్. కథ పరంగా పాత కథే.. కాకపోతే డిఫరెంట్‌గా చేయాలన్న ప్రయత్నం కొంత ట్రాక్ తప్పింది. టోటల్‌గా ఈ సినిమాను థియేటర్‌లో ఓసారి చూసేయొచ్చు అనేది నా అభిప్రాయం.




PRINTED, PUBLISHED & and OWNED by T VIJAYANAND, And PRINTED at M/S JBN PUBLICATIONS, # 2/381-A - RAGITHOTA PALEM, Near SHALOM CHURCH, Tadipatri - 515411 Anantapuram District, Andra Pradesh. Published at M/S JBN PUBLICATIONS, # 2/381-A, RAGITHOTA PALEM, Near SHALOM CHURCH, Tadipatri - 515411 Anantapuram District, Andra Pradesh. PIN - 515411. Editor T VIJAYANAND, RNI NO: APTEL/2015/72694. Cell : 8886090199. E-mail ID : ananthaprabha@gmail.com